ఓబన్న సేవలు మరవలేనివి

● అదనపు కలెక్టర్ ప్రియాంక

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక సలహాదారు ఆర్.కె. జెనా

సూర్యాపేట, జనవరి 11 : సంచార జాతుల ఆరాధ్య దైవం వడ్డె ఓబన్న సేవలు మరవలేనివని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఓబన్న 208వ జయంతిని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన స్వతంత్ర్య పోరాటంలో ఓబన్న సైన్యాధ్యక్షుడిగా పని చేసినట్లు తెలిపారు. బీసీ సంక్షేమ అధికారి మాదవరెడ్డి, డీటీడబ్ల్యూఓ శంకర్, డీఈఓ అశోక్, డీఎం హెచ్‌ఓ కోటాచలం పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాల అందజేతే లక్ష్యం

● సీనియర్ ఆర్థిక సలహాదారు ఆర్.కె.జెనా

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కె. జెనా

నేరేడుచర్ల, జనవరి 11 : దేశంలో నివసించే వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే వికసిత భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని సమాచార, ప్రసార శాఖ సీనియర్ ఆర్థిక సలహాదారు రవీంద్ర కుమార్ జెనా అన్నారు. గురువారం నేరేడుచర్ల జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప యాత్ర సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, బ్యాంకు సేవలను ఉపయోగించుకుని ప్రతి ఒక్కరూ ఆర్థిక పరిపుష్టి చెందాలని సూచించారు. అనంతరం బ్యాంకులు అందించే సేవలు, డీఆర్డీఏ రుణాలు, పీఎం కిసాన్, పీఎం అవాస్ యోజన, ఆధునిక వ్యవసాయం, అధిక దిగుబడులపై పలువురు అధికారులు వివరించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ అధక్ష్యత జరిగిన ఈ సమావేశంలో ఎస్‌బీఐ మేనేజర్ ఫణికుమార్, డీపీఎంలు లక్ష్మీనారాయణ, రత్తయ్య, వైద్యాధికారి కళ్యాణ్, నాగిని, మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, కౌన్సిలర్ లలిత, గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ అశోక్, హెచ్‌ఎం బట్టు మధు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

● ఆర్డీఓ సూర్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యనారాయణ

కోదాడ టౌన్, జనవరి 11 : అర్హత కలిగిన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. గురువారం తన కార్యాలయంలో రెవెన్యూ డివిజన్‌లోని తాసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంఈఓలకు ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన మాట్లాడారు. శాసన మండలి ఎన్నికలు ఉన్నందున పట్టభద్రులు ఫిబ్రవరి 6 వరకు ఓటు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. మండల కార్యాలయాల్లో ఓటు నమోదుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పట్టభద్రులు ఓటు నమోదు చేసుకునేలా ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సాయిగౌడ్, ఆంజనేయులు, హేమామాలిని, రవికుమార్, ఎంఈఓ సలీం షరీఫ్, ఎస్ఎల్ఎంటీ రమేశ్, డీఎల్ఎంటీ కోటయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. 1 నవంబర్ 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన ఓటు నమోదుకు అర్హులని చెప్పారు. డిగ్రీ మెమో, ఆధార్, ఓటర్ కార్డుతో తాసీల్దార్ కార్యాలయంలో లేదా ఆర్డీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.


కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, జనవరి 11 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వామివారి నిత్య కల్యాణాన్ని అర్చకులు గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పుర వీధుల్లో గరుడ వాహనంపై స్వామివారికి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు పాల్గొన్నారు.

నేడు బహిరంగ వేలం..

ఆలయంలో తలనీలాలు సేకరణ, పూలు అమ్ముకునే హక్కు కోసం శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు దేవాలయ ప్రాంగణంలో వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త, ఈఓ తెలిపారు. ఆసక్తి గల వారు టెండర్ షెడ్యూల్ ధర రూ.వెయ్యి చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

ఉద్యోగ అవకాశము
ప్రముఖ కంపెనీలో ఫుల్ టైం పార్ట్ టైం జాబ్స్ అవకాశం అర్హత 10th to డిగ్రీ & MBA. B.Tec. హౌస్ వైఫ్స్, ఎంప్లాయిస్ (ఎటువంటి పీజ్ లేదు) సంప్ర:6281817942.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న, క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ సల్లగొండ.
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777696 | నాగార్జునసాగర్ : 9182777638

గెలుపొందిన విద్యార్థులతో ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

● ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ టౌన్, జనవరి 11 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గురువారం సర్టిఫికెట్లు, అవార్డులను ప్రదానం చేసి మాట్లాడారు. కరాటే ఆత్మ రక్షణకు, ఆత్మ విశ్వాసానికి ఎంతో దోహద పడుతుందన్నారు. కరాటే మాస్టర్ క్రాంతికుమార్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కర్రి శివసుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారం మండల అభివృద్ధికి కృషి

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం, జనవరి 11 : నాగారం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. ఇందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కూరం మణి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ గాలి శోభారాణి, పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, ఆకుల బుచ్చిబాబు, తోడుసు లింగయ్య, వెంకట భిక్షం, పొనుగంటి నరసింహారెడ్డి, యాదరెడ్డి, సోమయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ సుజాత

పోస్టాఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీపీ సుజాత

గరిడేపల్లి, జనవరి 11 : పోస్టాఫీస్‌లో కల్పిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పెండెం సుజాతా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పింఛన్లు, ఉపాధి హామీ పథకం నగదు పంపిణీ, జీవిత బీమా, చిన్న మొత్తాల పొదుపు వంటి సౌకర్యాలు ప్రజలకు వరంలా మారాయన్నారు. తపాలా శాఖ సబ్ డివిజన్ అధికారి సందీప్ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధుల సహకారంతో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సీతరాంరెడ్డి, ఎస్‌పీఎం డి.చందూలాల్, మెయిన్ ఓవర్‌సీస్ కోటయ్య, డాక్ సేవక్స్, గ్రామీణ ప్రాంతాల పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు బంద్ చేస్తే రూ.లక్ష నజరానా

నేరేడుచర్ల, జనవరి 11 : మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో నడుస్తున్న బెల్ట్ షాపులు పూర్తిగా బంద్ చేస్తే గ్రామాభివృద్ధికి రూ.1 లక్ష నజరానా ఇస్తానని క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి క్రాంతికుమార్ తెలిపారు. గురువారం నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో మద్యం విక్రయ కేంద్రాలు ఎక్కువగా ఉండడంతో అసాంఘిక కార్యక్రమాలు, నేరాలు పెరిగిపోతున్నాయన్నారు.గ్రామంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు బెల్ట్ దుకాణాలను తొలగించేందుకు కృషి చేయాలని కోరారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గరిడేపల్లి, జనవరి 11 : అక్రమంగా నిల్వచేసిన 14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను పట్టుకుని సంబంధిత వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గురువారం జరిగింది. గరిడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కీతవారిగూడెం గ్రామానికి చెందిన ముత్యాల కృష్ణమూర్తి తన ఇంటిలో పీడీఎస్ బియ్యంను అక్రమంగా నిల్వ చేశాడనే విశ్వసనీయ సమాచారం మేరకు రైడ్ చేశారు. 14 క్వింటాళ్ల బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.వెంకట్‌రెడ్డి తెలిపారు.

దళిత బంధు నిధులు విడుదల చేయాలి

● లబ్ధిదారులు

తుంగతుర్తి : ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న దళిత బంధు లబ్ధిదారులు

తుంగతుర్తి, జనవరి 11 : దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ మండలవ్యాప్త లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరారు. తమకు కేసీఆర్ సర్కార్ దళిత బంధు మంజూరు చేసిన నేపథ్యంలో పథకం డబ్బులు ఇచ్చేలా చూడాలని కోరుతూ లబ్ధిదారులు గురువారం ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోడ్‌తో నిధుల జమ నిలిచాయని కాబట్టి గుర్తించిన లబ్ధిదారుల ఖాతాల్లో నిధులను వెంటనే జమ చేయాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో చింతకుంట్ల మనోజ్, పుల్లూరు పరశురాములు, జాజుగల్ల అంబేద్కర్, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేశ్, మిర్యాల జనార్దన్ ఉన్నారు.

మద్దిరాల : కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరైన రెండో విడుత దళిత బంధు నిధులను లబ్ధిదారులకు అందజేయాలని కోరుతూ లబ్ధిదారులు ఎంపీడీఓ సరోజకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సూరారపు రాజు, సుంచు అవిలయ్య, ధర్మారపు సైదులు, రాంపాక సతీశ్, వెంపటి మల్లేశ్, కొండ నగేశ్, కొమ్ము వెంకన్న పాల్గొన్నారు.

తండ్రిని చంపిన కొడుకుకు జీవిత ఖైదు

సూర్యాపేట లీగల్, జనవరి 11 : తండ్రిని చంపిన కొడుకుకు న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.వెయ్యి జరిమానా విధించింది. కేసు వివరాలు.. పెన్‌పహాడ్ మండలం జమాల్‌కుంటతండాకు చెందిన నునావత్ బిక్యా. ఈయనకు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు పాండు, చిన్న కొడుకు స్వామి. అయితే తండ్రి బిక్యా తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో స్వామి 28 మార్చి 2020న మంచం చెక్కతో తలపై కొట్టడంతో తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. దాంతో పెద్ద కొడుకు పాండు ఫిర్యాదు మేరకు సూర్యాపేట రూరల్ అప్పటి సీఐ బి.విఠల్‌రెడ్డి కేసు నమోదు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో స్వామికి గురువారం సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ జీవితఖైదును విధిస్తూ తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరుపున పీపీ కె.లింగయ్య వాదనలు వినిపించారు.

ఆట వస్తువుల బహూకరణ

అర్వపల్లి, జనవరి 11 : మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలకు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, దివంగత వజ్జె లక్ష్మీనర్సు జ్ఞాపకార్థం ఆయన మనువడు అభిజిత్ సాయి గురువారం రూ.10 వేల విలువ గల ఆట వస్తువులను బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ పీరమ్మ, ఉప సర్పంచ్ వాక సుధాకర్, వజ్జ వీరయ్యయాదవ్, పాల్గొన్నారు.

బీసీ మ్యానిఫెస్టో గ్రంథం ఆవిష్కరణ

బొడ్రాయిబజార్, జనవరి 11 : మేమెంతో మాకంత.. మీరెంతో మీకంత అనే సామాజిక న్యాయాన్ని పాటిస్తూ సగానికి పైగా ఉన్న బీసీలకు గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు సముచిత స్థానం కల్పించాలని బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. గురువారం సద్దుల చెరువు మినీ ట్యాంక్‌బండ్ ప్రకృతి వేదికపై బీసీ ఉద్యమాల రూపకర్త సాంబశివరావు రచించిన బీసీ మ్యానిపెస్టో గ్రంథం ఐదో ముద్రణ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

కేంద్రం విధానాలతో ఉపాధి హామీ కూలీలకు నష్టం

● వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ధనుంజయనాయుడు

చిలుకూరులో మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

చిలుకూరు, జనవరి 11 : కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈజీఎస్‌తో ఆధార్ అనుసంధానం వల్ల ఉపాధి హామీ కూలీలకు తీరని నష్టం జరుగుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ల ధనుంజయనాయుడు అన్నారు. గురువారం చిలుకూరులో జరిగిన వ్యవసాయ కార్మికుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వేతనాలు చెల్లింపులకు జాబ్ కార్డులు, ఆధార్, బ్యాంకు ఖాతాల అనుసంధానంతో చెల్లించడం వల్ల కోట్ల మంది కూలీలకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రెమిడాల రాజు, బి.నర్సయ్య, కోటయ్య పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలని చూస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు అన్నారు. స్థానిక ఎంపీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది రూ.93 వేల కోట్లు ఉన్న బడ్జెట్‌ను రూ.63 వేల కోట్లకు కుదించిందని, పని ప్రదేశాల్లో రెండుసార్లు ఫొటోలు దింపి అప్‌లోడ్ చేస్తేనే వేతనాలు చెల్లించే పద్ధతిని అనుసరించడంతో పని ప్రదేశాల్లో నెట్ సరిగ్గా పని చేయకపోవడంతో కూలీల ఫొటోలు అప్‌లోడ్ కాక పెద్ద ఎత్తున జీతాలు పెండింగ్‌లో పడ్డట్లు తెలిపారు. తక్షణమే ఈ ప్రతిపాదనలు వెనక్కు తీసుకుని పాత పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లకొండ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పుస్తక గ్రహీత భరతారావును సన్మానిస్తున్న హెచ్‌ఎం నారపరెడ్డి, ఉపాధ్యాయులు

'ఊహలకే రెక్కలొస్తే' పుస్తకావిష్కరణ

మేళ్లచెర్వు, జనవరి 11 : పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందని విశ్రాంత తెలుగు అధ్యాపకుడు మంత్రిప్రగడ భరతారావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాసిన 'ఊహలకే రెక్కలొస్తే' కథల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. పుస్తకాన్ని ప్రముఖ వైద్యుడు జాస్తి సుబ్బారావు చేతుల మీదుగా భరతారావుకు అంకితమిచ్చారు. హెచ్‌ఎం నారపరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉప్పాల కృష్ణమూర్తి, జానకి రాములు, జనార్దన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ

బొడ్రాయిబజార్, జనవరి 11 : డాక్టర్ ఏఎస్.రావు సైన్స్ పరీక్షల్లో జిల్లా కేంద్రానికి చెందిన కాకతీయ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. గురువారం ప్రకటించిన ఏ.ఎస్.రావు 33వ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి బానాల ఆకాశ్, 9వ తరగతికి చెందిన గౌరిశెట్టి రామ్‌సాయి ప్రతిభ కనబర్చి రెండో లెవల్‌కు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల చైర్మన్ గుండా హరినారాయణ, ప్రిన్సిపాల్ గాలి రమేశ్, డైరెక్టర్ జి.వి, అధ్యాపక బృందం అభినందించారు.

సిటీ టాలెంట్ స్కూల్ నుంచి

సూర్యాపేట అర్బన్ : డాక్టర్ ఏఎస్ రావు కౌన్సిల్ ప్రతిభా పురస్కారాల్లో సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ ప్రకాశ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి మాట్లాడారు. 10వ తరగతి నుంచి కె.హరిణి,ఆర్. సాత్విక్ సాయి,ఆర్.రోహన్ రెడ్డి, యం.అనురూప్ రెడ్డి, వై.సాయి కార్తీక్, ఎ.సాయిప్రదీప్, ఎ.ఆకాశ్, 9వ తరగతి నుంచి జి.శ్రీజ, ఎస్.సాయి సృజన, వై.ప్రజ్ఞా రెడ్డి, ఎస్.సాయి గోకుల్, ఆర్.నంద కిశోర్, బి.ప్రణవి రెండో లెవల్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు.

దెబ్బ తిన్న మిర్చి పంట పరిశీలన

మోతె, జనవరి 11 : మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన పజ్జూరి శేషయ్యకు చెందిన మూడు ఎకరాల మిర్చి పంట పక్కనే ఉన్న కంకర క్రషర్స్ మిల్లు నుంచి వచ్చే డస్ట్‌తో నేలపాలు కావడంతో గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోశ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్ట పరిహారం అందించేలా చూస్తామని రైతుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్, మామిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా టీచర్స్ డే

బేతవోలు జడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు

చిలుకూరు, జనవరి 11 : మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం టీచర్స్ డేను ఘనంగా నిర్వహించారు. వివిధ హోదాల్లో విద్యార్థులు విధులు నిర్వహించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తేజోరామ్, ఎస్ఎంసీ చైర్మన్ రమాదేవి పాల్గొన్నారు.

పిల్లల బరువును పోషణ్ ట్రాక్‌లో నమోదు చేయాలి

నూతనకల్, జనవరి 11 : పిల్లల బరువు, ఎత్తు కొలతలను పోషణ్ ట్రాక్‌లో నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమ్, మమ్ పిల్లలను గుర్తించి వారికి సమీప ఆరోగ్య కేంద్రంలో హెల్త్ చెకప్ చేయించాలన్నారు. మెనూ ప్రకారం ఫీడింగ్ అందించాలని పేర్కొన్నారు.

ఫిజియోథెరపీ శిక్షణ

నూతనకల్, జనవరి 11 : ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ క్యాంప్‌ను గురువారం నిర్వహించారు. డాక్టర్ కృష్ణ ప్రత్యేక అవసరాల పిల్లలకు సెల్‌బ్రల్ పాల్సీ ఎక్సర్‌సైజ్‌లను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాములునాయక్, హెచ్‌ఎం విద్యాసాగర్, ఐఈఆర్పీ అప్పారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నేరేడుచర్ల, జనవరి 11 : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని నారాయణ కళాశాల ఏజీఎం దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణ బిట్ బ్యాంక్, మోడల్ పేపర్స్‌తో కూడిన స్టడీ మెటీరియల్‌ను నేరేడుచర్ల జడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండుగ నేపథ్యంలో రహదారిపై రక్షణ చర్యలు

● ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, జనవరి 11 : సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రా ప్రాంతానికి వెళ్లే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది కావునా జిల్లా పరిధిలోని జాతీయ రహదారి 65పై రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా జిల్లా పోలీస్ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు రహదారి భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. అత్యవసర సమయంలో రహదారుల అధికారులను, డయల్ 100కు ఫోన్ చేసి సాయం పొందాలన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారి వెంట సూర్యాపేట రూరల్, చివ్వెంల, మునగాల, కోదాడ మండలాల పరిధిలో గల గ్రామాల రైతులు, ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కు కృతజ్ఞతలు

● తిరుమలగిరి మార్కెట్ చైర్‌పర్సన్ స్రవంతి

తిరుమలగిరి, జనవరి 11 : తిరుమలగిరి మార్కెట్ చైర్‌పర్సన్‌గా తనకు అవకాశం ఇచ్చి ఇన్ని రోజులు అండగా నిలిచిన సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు కొమ్మినేని స్రవంతీసతీశ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. సంవత్సర కాలంలో మార్కెట్ అభివృద్ధికి తాను ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. పదవిలో ఉన్నా లేకున్నా సమాజ సేవలో ముందుంటానని పేర్కొన్నారు.

27న సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

బొడ్రాయిబజార్, జనవరి 11 : సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిశోర్‌పై ఈ 27న అవిశ్వాసం తీర్మానం ప్రవేశ పెట్టనున్నారు. 27న ఉదయం చైర్‌పర్సన్‌పై, మధ్యాహ్నం వైస్ చైర్మన్‌పై తీర్మానం ప్రవేశ పెట్టనున్నారు. ఈ మేరకు పాలక మండలి సభ్యులకు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పై పలువురు కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతూ ఈ నెల 10న కలెక్టర్‌కు విన్నవించిన సంగతి తెలిసిందే.

14న ముగ్గుల పోటీలు

చిలుకూరు, జనవరి 11 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ 14న సంక్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అయిదు బహుమతులతో పాటు ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు వెల్లడించారు. పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సామాజిక తనిఖీ గ్రామ సభ

అర్వపల్లి, జనవరి 11 : మండలంలోని అడివెంలలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు గాను సామాజిక తనిఖీలో భాగ